RNI-TELTEL/2017/72695
13 జూన్ 2023

# శుభ తెలంగాణ

మంగళవారం | మేడ్చల్
సంపుటి : 6, సంచిక :98
ఎడిటర్: ఎన్ సీ శేఖర్
వెల: 4 రూ/.
Website: www.subhatelangana.in
Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్ రెడ్డి కన్నుమూత



**హైదరాబాద్(శుభ తెలంగాణ):**మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్ రెడ్డి కన్నుమూశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఇవాళ తుదిశ్వాస విడిచారు. టీడీపీ తరపున మహబూబ్ నగర్ లోని అమరచింత( ప్రస్తుత దేవరకద్ర) నుంచి రెండు సార్లు, మక్తల్ నియోజకవర్గం నుంచి ఒకసారి ఎమ్మెల్యేగా గెలిచారు. కొత్తకోట దయాకర్ రెడ్డి ప్రస్తుతం టీడీపీలో ఉన్నారు. కొత్తకోట దయాకర్ రెడ్డిది మహబూబ్ నగర్ జిల్లా నర్వ మండలం పర్కాపూర్ గ్రామం. టీడీపీ నుంచి 1989 లో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేశారు. 2009లో కొత్తకోట దయాకర్ రెడ్డి మక్తల్, ఆయన భార్య సీతా దయాకర్ రెడ్డి దేవరకద్ర నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. దంపతులిద్దరు ఎమ్మెల్యేలుగా అసెంబ్లీలోకి అడుగుపెట్టి రికార్డ్ సృష్టించారు.

## దళితబంధులో కేసీఆర్ కుటుంబానికి 30శాతం కమీషన్



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** మరో ఐదు నెలల తర్వాత వచ్చేది బీజేపీ సర్కారేనన్నారు బీజేపీ స్టేట్ చీఫ్ బండి సంజయ్. బీజేపీ అధికారంలోకి వచ్చాక పోలీసులకు సరెండర్ లీవ్ లతోపాటు టీఏలు, ప్రమోషన్లు ఇస్తామన్నారు. కేసీఆర్ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలు ఎందుకు జరుపుతుందో చెప్పాలన్నారు. వడ్లను కొనుగోలు చేసినా ఇప్పటి వరకు కేసీఆర్ ప్రభుత్వం పైసలివ్వలేదని విమర్శించారు. దశాబ్ది ఉత్సవాల పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్న కేసీఆర్ కు రైతులను ఆదుకోవట్లేదన్నారు. రైతులను నట్టేట ముంచిన కేసీఆర్ అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ అంటూ గప్పాలు కొడుతున్నారన్నారు. దళితబంధులో ఎమ్మెల్యేలు 30 శాతం కమీషన్ తీసుకుంటే... కేసీఆర్ కుటుంబం మరో 30 శాతం కమీషన్ తీసుకుంటోందని ఆరోపించారు బండి సంజయ్..
కారు- సారు,

వివరాలు 2లో..

## భూ కుంభకోణంలో మంత్రి కేటీఆర్

- తిమ్మాపూర్ లో భారీ గోల్ మాల్
- 146 ఎకరాలు.. వెయ్యికోట్ల కుంభకోణం
- సెంట్రల్ విజిలెన్స్ విచారణ జరగాలి
- ధరణిలో 30% కమీషన్ ఇస్తేనే రిజిస్ట్రేషన్లు
- పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆరోపణ




**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం తిమ్మాపూర్ గ్రామంలో భారీ భూకుంభకోణం జరిగిందని, దాని వెనుక రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్, ఆయన అనుచరులు ఉన్నారని పీసీసీ చీఫ్? రేవంత్ రెడ్డి ఆరోపించారు. గ్రామంలోని 146 ఎకరాల భూమి ఎవరికీ తెలియకుండా నిషేధిత జాబితాలోకి వెళ్లిందన్నారు. దీని వెనుక మంత్రి కేటీఆర్ హస్తముందన్నారు. ధరణి పోర్టల్ రాగానే ఈ భూములు నిషేధిత జాబితాలోకి వెళ్లిపోయాయని, వాటి విలువ రూ. వెయ్యి కోట్లు ఉంటుందని చెప్పారు. కేసీఆర్ దండు పాళ్యం ముఠా తమ కోసమే ధరణి పోర్టల్ తీసుకొచ్చిందని రేవంత్ ఆరోపించారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలతో సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ కు లేఖ రాయనున్నట్టు చెప్పారు. దీనిపై సమగ్ర విచారణ జరగాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదే అంశంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాశారని గుర్తు చేశారు. రంగారెడ్డి జిల్లాలోని భూదాన్ భూములు మాయమ య్యాయని ఆరోపించారు. ధరణిలో ఉన్నంత దోపిడీ మరెందులోనూ లేదన్నారు. తమ పార్టీ అధికారంలోకి రాగానే సంగారెడ్డి, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లో భూలావాదేవీలపై సమగ్ర విచారణ జరిపిస్తామని, ఇందుకు బాధ్యులైన కలెక్టర్లతో ఊచలు లెక్కపెట్టిస్తామని చెప్పారు. రంగారెడ్డి జిల్లాలో 23వేల ఎకరాల భూదాన్ భూములు గల్లంతయ్యాయని, అవి ఎవరి చేతుల్లోకి వెళ్లాయో లెక్కలు తీస్తామని రేవంత్ తెలిపారు. 30% కమీషన్ ఇస్తేనే కలెక్టర్లు సమస్యలు పరిష్కరిస్తున్నారని అన్నారు. తాము అధికారంలోకి రాగానే ధరణి పోర్టల్ రద్దు చేస్తామని, అంతకన్నా అడ్వాన్స్ టెక్నాలజీ తో కూడిన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెస్తామని చెప్పారు.

**చర్లపల్లి జైల్లో డబుల్ బెడ్రూం ఇల్లు**

అత్యంత అవినీతి పరుడైన సీఎం కేసీఆర్ కు చర్లపల్లి జైల్లో డబుల్ బెడ్రూం ఇల్లు కట్టిస్తామని, ఆయన కొడుకు, కోడలు, బిడ్డ, అల్లుడు అక్కడే ఉండొచ్చని, ఆ ఏర్పాట్లు కూడా చేస్తామని రేవంత్ అన్నారు.

## కొవిన్ డేటా లీకేజ్ వార్తలపై కేంద్ర ప్రభుత్వం స్పందన




- కొవిన్ పోర్టల్ సురక్షితమని తెలిపిన కేంద్ర ఆరోగ్య శాఖ
- డేటా లీక్ వార్తలు అవాస్తవమం టూ కొట్టివేత
- పోర్టల్ లో సమాచారం అత్యంత గోప్యంగా ఉందని వెల్లడి

వివరాలు 2లో..

## మధ్యప్రదేశ్ పై కాంగ్రెస్ గురి

### వర్క్ స్టార్ట్ చేసిన ప్రియాంకాగాంధీ

జబల్ పూర్ లో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన ప్రియాంక

నర్మదా నదికి పూజలు చేసి భారీ ర్యాలీ నిర్వహణ

మూడేళ్లలో మధ్యప్రదేశ్ కు బీజేపీ చేసిందేమిటని ప్రశ్న

వివరాలు 2లో..



## మోదీపై వ్యాఖ్య: పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీకి మరోసారి ఊరట!



- 2019 ఎన్నికల సమయంలో మోదీ ఇంటి పేరుపై రాహుల్ వ్యాఖ్యల అంశం
- కోర్టు హాజరు నుండి మినహాయింపుపై పొడిగింపు
- ఆగస్ట్ 2 వరకు ప్రత్యక్ష హాజరు నుండి మినహాయింపును ఇచ్చిన న్యాయస్థానం

వివరాలు 2లో..


## మోదీపై అమిత్ షాకు కోపమెందుకో?



- తమిళనాడుకు చెందిన వ్యక్తి ప్రధాని కావాలన్న అమిత్ షా వ్యాఖ్యలకు స్టాలిన్ కౌంటర్
- షా సూచనను స్వాగతిస్తున్నానని వ్యాఖ్య
- తమిళిసై, ఎల్.మురుగన్ కు అవకాశం వస్తుందని భావిస్తున్నానని ఎద్దేవా

వివరాలు 2లో..

## రేపు టెన్త్ సప్లిమెంటరీ పరీక్షలు




**హైదరాబాద్(శుభ తెలంగాణ):** పదో తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు ఈనెల 14 నుంచి 20 వరకు నిర్వహించనున్నట్లు తెలంగాణ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ప్రకటనలో తెలిపారు. పరీక్షలు ఉదయం 9.30 నిమిషాల నుంచి 12.30 నిమిషాల వరకు నిర్వహించనున్నారు. ఇందుకోసం.. తెలంగాణ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ పదో తరగతి సప్లిమెంటరీ హాల్ టికెట్ 2023ని

వివరాలు 2లో..

## ఇటలీ మాజీ ప్రధాని బెర్లుస్కోనీ కన్నుమూత

- కొన్ని రోజులుగా లూకేమియాతో బాధపడుతున్న బెర్లుస్కోనీ
- ఇటలీకి నాలుగుసార్లు ప్రధానిగా పని చేసిన ఘనత
- అత్యధిక కాలం పాలించిన నేతగా గుర్తింపు



వివరాలు 2లో..

# ధరణితోనే రాబంధులు,పైరవీకారులు లేరు



జోగులాంబ గద్వాల కలెక్టరేట్‌ను ప్రారంభించిన సీఎం కేసీఆర్

గద్వాల జిల్లాపై కేసీఆర్ వరాల జల్లు.. 255 పంచాయతీలకు రూ. 10 లక్షల చొప్పున నిధులు

వివరాలు 2లో..

శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక
మంగళవారం | మేడ్చల్
13 జూన్ 2023
www.subhatelangana.in


# ధరణితోనే రాబంధులు, పైరవీకారులు లేరు

**హైదరాబాద్(శుభ తెలంగాణ)::**జోగులాంబ గద్వాల కలెక్టరేట్‌ను ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సోమవారం ప్రారంభించారు. తొలుత పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన ముఖ్యమంత్రి.. అనంతరం పూజా కార్యక్రమాల్లో పాల్గొని శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం కార్యాలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం చాంబర్‌లో కలెక్టర్ వల్లూరి క్రాంతిని కూర్చోబెట్టి.. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సీఎస్ శాంతికుమారి, మంత్రులు మహమూద్ అలీ, నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, డీజీపీ అంజనీకుమార్, ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, అబ్రహం, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. జిల్లా కేంద్రాల ఏర్పాటు తర్వాత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జోగులాంబ గద్వాల జిల్లాలలో సకల సదుపాయాలతో సమీకృత కలెక్టరేట్‌ను నిర్మించింది. కలెక్టరేట్ భవనాన్ని రూ.51.18 కోట్లతో మూడు అంతస్తుల్లో నిర్మించింది. వివిధ శాఖలకు చెందిన 36 జిల్లా స్థాయి కార్యాలయాలను ఏర్పాటు చేశారు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయం 1.39 లక్షల చదరపు మీటర్లలో 46 గదులతో ఏర్పాటైంది. కలెక్టర్ చాంబర్‌తోపాటు అదనపు కలెక్టర్ల చాంబర్లు, వీడియో కాన్ఫరెన్స్‌హాల్‌తో పాటు విశ్రాంతి హాల్ నిర్మించారు. మొదటి, రెండో అంతస్తులో జిల్లా అధికారుల కార్యాలయాలు, సమీపంలోనే ముఖ్య అధికారులు ఉండేలా ఎనిమిది నివాస భవనాలు నిర్మించారు. కార్యాలయ ఆవరణలోని గార్డెనింగ్, కాకతీయుల కాలం నాటి స్తంభాలను కలెక్టరేట్ ముందు భాగంలో నిర్మించడంతో కలెక్టరేట్ ప్రత్యేక శోభ సంతరించుకున్నది.

ధరణి పోర్టల్ పై కొంతమంది అడ్డం పొడుగు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని కేసీఆర్ అన్నారు. ధరణిని బంగాళాఖాతంలో కలుపుతామంటున్నారని..గతంలో పట్టించుకోని వారు ధరణిని తీసేస్తామంటున్నారని ధ్వజమెత్తారు. ధరణి ఉండాలా? వద్దా మీరే చెప్పాలంటూ కేసీఆర్ సభకు వచ్చిన ప్రజలను అడిగారు. ఎక్కడికెళ్లినా ధరణి ఉండాలని ప్రజలు చెబుతున్నారన్నారు. ధరణి ఉంది కాబట్టే రాబంధులు, పైరవీ కారులు లేరన్నారు. గద్వాల జిల్లాలో ప్రతి గ్రామానికి 10 లక్షల అభివృద్ధి నిధులు రిలీజ్ చేస్తామన్నారు. గద్వాల మున్సిపాలిటీకి రూ. 50 కోట్లు..మిగతా మూడు మున్సిపాలిటీలకురూ. 25 కోట్ల చొప్పున కేటాయిస్తామన్నారు. పరిపాలన సంస్కరణల భాగంగానే గద్వాల జిల్లాను ఏర్పాటు చేశామన్నారు కేసీఆర్. అప్పటి గద్వాల, ఇప్పటి గద్వాలకు చాలా తేడా ఉందన్నారు కేసీఆర్. దేశంలో అనేక రంగాల్లో తెలంగాణ నంబర్ వన్ గా ఉందన్నారు. రాష్ట్రం అద్భుతమైన ప్రగతిని సాధిస్తుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కంటి వెలుగు కార్యక్రమం తీసుకొచ్చామని చెప్పారు. ఎంతో ఎత్తున ఉన్న రాష్ట్రాలను కూడా తెలంగాణ అధిగమించిందన్నారు.

జోగులాంబ గద్వాల జిల్లాపై ముఖ్యమంత్రి కేసీఆర్ వరాల జల్లు కురిపించారు. జిల్లాలోని గ్రామ పంచాయతీలకు, మండల కేంద్రాలకు, మున్సిపాలిటీలకు ప్రత్యేక నిధులు మంజూరు చేస్తున్నట్లు కేసీఆర్ ప్రకటించారు. గద్వాల జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ ఆఫీసు, కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం అయిజ రోడ్డులో ఏర్పటు చేసిన బీఆర్ఎస్ బహిరంగ సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు.

గద్వాల జిల్లాలో 255 గ్రామ పంచాయతీలు.. 12 మండలాలు.. నాలుగు మున్సిపాలిటీలు ఉన్నాయని కేసీఆర్ తెలిపారు. ఇది వరకు ఇక్కడకు రాలేదు.. తొలిసారి వచ్చిన కాబట్టి.. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవడానికి రూ. 10 లక్షల చొప్పున ప్రత్యేక గ్రాంట్ మంజూరు చేస్తున్నాం. దాంతో బాగా చేసుకోవాలని కోరుతున్నాను. మండల కేంద్రాలను అభివృద్ధి చేయడానికి ప్రతి మండల కేంద్రానికి రూ. 15 లక్షల చొప్పున మంజూరు చేస్తున్నాను. గద్వాల మున్సిపాలిటీ చాలా పెద్ద మున్సిపాలిటీ. గద్వాల మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రూ. 50 కోట్లు, మిగిలిన మూడు మున్సిపాలిటీలకు రూ. 25 కోట్ల చొప్పున నిధులు మంజూరు చేస్తున్నాను. ఈ నిధులతో మున్సిపాలిటీలు బాగుపడాలి. అద్భుతమైన పనులు జరగాలి. ఇంకా మనం ముందుకు పోవాల్సిన అవసరం ఉంది. వాటన్నింటిని మనం సాధించుకుందాం. గట్టు ఎత్తిపోతల పథకాన్ని, అలంపూర్‌లో ఆర్డీఎస్‌కు కొనసాగింపుగా ఉన్న మల్లమ్మ కుంట పథకాన్ని వీలైనంత తొందరలో పూర్తి చేస్తామని మనవి చేస్తున్నాను అని కేసీఆర్ తన ప్రసంగాన్ని ముగించారు.

# రేపు టెన్త్ సప్లిమెంటరీ పరీక్షలు

- మొదటి పేజి తరువాయి
ఈ నెల 8వ తేదీన జారీ చేసిం ది. తెలంగాణ పదో తరగతి సప్లిమెంటరీ హాల్ టిక్కెట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడానికి ప్రత్యక్ష లింక్ www. bse.telangana.gov.inలో యాక్టివేట్ చేయబడింది. పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు వెల్లడించారు. దీనికి తోడు హాల్ టికెట్లు సంబంధిత పాఠశాలలకు పంపించామని తెలిపారు. విద్యార్థులు నిర్ణీత సమయానికి గంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని, నిషేధిత వస్తువులను పరీక్షా కేంద్రంలోనికి అనుమతించబడవన్నారు.

ఇదిలా ఉంటే.. ఇంటర్మీడియెట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి సంవత్సరం పరీక్షలు, మధ్యాహ్నం 2. 30 గంటల నుంచి సాయంత్రం 5. 30 గంటల వరకు రెండో సంవత్సరం పరీక్షలు జరుగుతున్నాయి.

# నా సీటు నాకే...బుచ్చయ్య చెప్పేశారా..?

**హైదరాబాద్(శుభ తెలంగాణ):**సీనియర్ మోస్ట్ నేత టీడీపీలో ఉన్న వారిలో గోరంట్ల బుచ్చయ్య చౌదరిని చెప్పుకోవాలి. ఆయన ఎన్టీయార్ ద్వారా పార్టీలో చేరారు. ఈ రోజుకీ టీడీపీని అంటిపెట్టుకుని సిన్సియర్ గా పనిచేసే నేత. అనేక సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బుచ్చయ్యచౌదరి ఒకసారి మంత్రిగా పనిచేశారు.

లేటెస్ట్ గా బుచ్చయ్యచౌదరి టికెట్ల విషయం మీద మాట్లాడారు. రాష్ట్రంలో టీడీపీకి ఉన్న మొత్తం 19 అసెంబ్లీ సీట్లలో గతంలో గెలిచిన తమ్ముళ్ళకే మళ్లీ పార్టీ టికెట్లు ఇస్తుందని చెప్పేశారు. సిట్టింగులకు ఎటూ టికెట్లు ఇస్తామని చంద్రబాబు చెప్పారని గుర్తు చేశారు. దాంతో బుచ్చయ్యచౌదరి రాజమండ్రి రూరల్ నుంచి పోటీ చేయడం మరోమారు ఖాయమని అంటున్నారు. నా సీటు నాకే సొంతం అన్న తీరున నర్మగర్భంగా బుచ్చయ్య చౌదరి ఈ వ్యాఖ్యలు తెలివిగా చేశారా అన్న చర్చ కూడా వస్తోంది. ఇక గోదావరి జిల్లాలలో చాలా సీట్లు ఈసారి పొత్తులలో భాగంగా పోతాయన్న చర్చ నడుస్తోంది. రాజమండ్రిలో మహానాడు సూపర్ హిట్ కావడానికి ఎంతో కృషి చేసిన బుచ్చయ్య చౌదరికి ఈసారి రాజమండ్రి రూరల్ టికెట్ దక్కుతుందా లేదా అన్న చర్చ నడుస్తోంది. ఎందుకంటే జనసేన ఆ సీటు మీద కన్నేసింది. కందుల దుర్గేష్ ఆ సీటుని



ఆశిస్తున్నారు. ఆయన 2019 ఎన్నికల్లో పోటీ చేస్తే ఏకంగా 42 వేల పై చిలుకు ఓట్లు దక్కించుకున్నారు. ఇదిలా ఉంటే సిట్టింగులందరికీ టికెట్లు ఈసారి ఖాయమని చంద్రబాబు గత ఏడాది ఒక సందర్భంలో చెపారు. అంటే టీడీపీని వీడిన ఒక నలుగురు తప్ప అందరూ మళ్లీ ఎమ్మెల్యే టికెట్ తెచ్చేసుకున్నట్లే అంటున్నారు. దాంతో బుచ్చయ్య తన సీటు మీద ముందు జాగ్రత్తగా కర్చీఫ్ వేశారని అంటున్నారు.

అదే సమయంలో సీనియర్ నేతగా ఉన్న బుచ్చయ్య చౌదరి మరో మాట కూడా అన్నారు. వారాహీ రథాన్ని లోకేష్ పాదయాత్రను చంద్రబాబు పర్యటనలను ఎవరూ అడ్డుకోలేరని. ఏది ఏమనా ఈ సీనియర్ నేత మళ్లీ రాజమండ్రీ రూరల్ నుంచి పోటీ చేయడానికి ఆరాటపడుతున్నారు అని అంటున్నారు.

# కోవిడ్ ను పుట్టించింది చైనా మిలటరీయేనట!



**హైదరాబాద్(శుభ తెలంగాణ):**ప్రపంచ వ్యాప్తంగా మరణ మృదంగం మోగించిన కొవిడ్ గురించి అందరికీ తెలిసిందే. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు దీని బారిన పడ్డారు. దీని నుంచి తప్పించుకునేందుకు ఎన్నో దేశాలు తమకు తాము లాక్ డౌన్ విధించుకున్నాయి. భారత్ లోనూ ఈ కరోనా బారిన పడి ఎంతో మంది ప్రాణాలు విడిచారు. ఎంతో మంది దీని బారిన పడి అవస్థలు పడ్డారు. చాలా మంది రోడ్డున పడ్డారు. ఈ మహమ్మరి వల్ల వైద్యులు సైతం ప్రాణాలు విడిచారు. ఇక కరోనాను సృష్టించింది చైనా మిలటరీ వుహాన్ శాస్త్రవేత్తలేనా అని అనుమానాలు అప్పట్లో వచ్చాయి. ఇప్పటికీ ఆ అనుమానాలు అయితే వస్తుంటాయి. చైనా సైన్యంతో కలిసి వుహాన్ ల్యాబ్ శాస్త్రవేత్తలు ప్రాణాంతకమైన కరోనా వైరస్ను కలిపి కొత్త మ్యుటెంట్ను సృష్టించారా? అంటే.. అవుననే అంటోంది తాజాగా నివేదిక. అసలు విషయం ఏమింటంటే... ప్రపంచాన్ని గడ గడలాడించిన కరోనా వైరస్ చైనాలోనే పుట్టిందనే వాదనలు ఇప్పటికే ఉన్నాయి. దీనికి సంబంధించి తాజా నివేదిక ఒకటి సంచలన విషయాలు వెల్లడించింది. చైనా సైన్యంతో కలిసి పని చేస్తున్న ఆ దేశంలోని వూహాన్ ల్యాబ్ శాస్త్రవేత్తలు ప్రాణాంతకమైన కరోనా వైరస్ లను కలిపి కొత్త మ్యుటెంట్ వైరస్ను సృష్టించారని పేర్కొన్నది.

ప్రమాదకరమైన ప్రయోగాలతో కూడిన కోవర్ట్ ప్రాజెక్టును చైనా శాస్త్రవేత్తలు నడుపుతున్నారని వెల్లడించింది. దీని వలనే వుహాన్ ల్యాబ్ నుంచి కొవిడ్ లీక్ అయిందని ప్రపంచ వ్యాప్తంగా సంక్షోభం సృష్టించిందని పరిశోధకులు విశ్వసిస్తున్నారని ది సండే టైమ్స్ నివేదించింది. వంద లాది పత్రాలు అంతకు ముందటి రహస్య నివేదికలు అంతర్గత మెమోలు శాస్త్రీయ పేపర్లు ఈమెయిళ్ల ఆధారంగా తాజా అధ్యయనం చేశారు.

కొవిడ్ -19 సృష్టికి చైనా మిటలరీనే ఫండింగ్ చేసిందని చైనా జీవ ఆయుధాలను అనుసరిస్తున్నదని అందుకే కొవిడ్ సృష్టికి సంబంధించిన ప్రచురణ సమాచారం లేదని ఓ పరిశోధకుడు తెలిపారు. ఇంత మంది ప్రాణాలు పోవడానికి కారణం... చైనా చేసిన కుట్ర. ప్రపంచంలో మరో యుద్ధం సృష్టించడానికి చైనా ఇలా చేసిందని అంటున్నారు నిపుణులు.

## మధ్యప్రదేశ్ పై కాంగ్రెస్ గురి

- మొదటి పేజి తరువాయి
కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన తర్వాత కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరుస్తోంది. ఈ ఏడాది చివర నాటికి జరగనున్న వివిధ రాష్ట్రాల ఎన్నికల్లో కూడా సత్తా చాటాలని కాంగ్రెస్ పట్టుదలతో ఉంది. ఈ క్రమంలో మధ్యప్రదేశ్ ఎన్నికల ర్యాలీని ప్రియాంకగాంధీ ఈరోజు ప్రారంభించారు. జబల్ పూర్ లో నర్మదానదికి పూజలు చేసిన అనంతరం ఆమె పెద్ద ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రియాంకతో పాటు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు కమల్ నాథ్, ఇతర కీలక నేతలు ఉన్నారు.

ఈ సందర్భంగా ప్రియాంక ప్రసంగిస్తూ... గత మూడేళ్లలో మధ్యప్రదేశ్ కు బీజేపీ చేసిందేమిటని ప్రశ్నించారు. ప్రస్తుత బీజేపీ ప్రభుత్వంలో తమ జీవితం బాగుపడిందని ఇక్కడున్న ఒక్కరైనా చెప్పగలరా అని అడిగారు. హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో ఓడిపోవడం బీజేపీకి చెంపపెట్టు అని అన్నారు. మరోవైపు 2018లో జరిగిన మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపొందింది. రెండేళ్ల తర్వాత కాంగ్రెస్ కు గుడ్ బై చెప్పిన జ్యోతిరాదిత్య సింధియా బీజేపీలో చేరారు. ఆయనతో పాటు 22 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను పట్టుకుపోయారు. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోయి, బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.

## ఇటలీ మాజీ ప్రధాని బెర్లుస్కోనీ కన్నుమూత

**హైదరాబాద్ :**ఇటలీ మాజీ ప్రధాని సిల్వియో బెర్లుస్కోనీ (86) కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా లూకేమియాతో బాధపడుతున్న ఆయన శుక్రవారం ఆసుపత్రిలో చేరారు. ఈ రోజు తుది శ్వాస విడిచారు. ఇటలీకి ఆయన నాలుగుసార్లు ప్రధానిగా పని చేశారు. దేశాన్ని అత్యధిక కాలం పాలించిన నేతగా గుర్తింపు పొందారు. ఇటలీలో ప్రస్తుతం మూడో సంపన్న వ్యక్తిగా ఉన్నారు. స్థానికంగా తిరుగులేని మీడియా అధినేతగా ఎదిగారు. అయితే, ఆయన జీవితం అనేక వివాదాస్పద అంశాలతో ముడిపడి ఉంది. విలాసాలు, లైంగిక ఆరోపణలు, అవినీతి కేసులు ఎదుర్కొన్నారు.

బెర్లుస్కోనీ మిలాన్ నగరంలో సాధారణ మధ్య తరగతి కుటుంబంలో జన్మించారు. ఆయన అంతకుముందు క్రూజ్ షిప్ లో గాయకుడిగా ఉన్నారు. నిర్మాణ రంగం, మీడియా రంగంలో ప్రవేశించి అత్యంత ధనికుడిగా ఎదిగారు. 1994లో ఫోర్జా ఇటాలియా పార్టీని స్థాపించి రాజకీయాల్లోకి ప్రవేశించారు. అదే ఏడాది మొదటిసారి ప్రధానిగా అధికారం చేపట్టారు.

## మోదీపై అమిత్ షాకు కోపమెందుకో?

**హైదరాబాద్ :** బీజేపీ కీలక నేత, కేంద్ర హోం మంత్రి అమిత్ షాపై తమిళనాడు ముఖ్యమం త్రి ఎంకే స్టాలిన్ వ్యంగ్యాస్త్రాలు సంధిం చారు. తమిళనాడుకు చెందిన వ్యక్తి ప్రధాని కావాలన్న అమిత్ షా వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. “అమిత్ షా సూచనను నేను స్వాగతిస్తున్నా. కానీ ఆయనకు ప్రధాని నరేంద్ర మోదీపై కోపమెందుకో నాకు అర్థం కావడం లేదు” అని ఎద్దేవా చేశారు. ప్రధానిగా మోదీ ఉండగా.. తమిళుడు ప్రధాని కావాలని ఎందుకు అంటున్నారనే అర్థం వచ్చేలా ఈ వ్యాఖ్యలు చేశారు.

ఈ రోజు సేలంలో మీడియాతో స్టాలిన్ మాట్లాడుతూ.. “తమిళ నేత ప్రధాని కావాలన్న ఆలోచన బీజేపీకి ఉంటే.. తమిళిసై (తెలంగాణ గవర్నర్) ఉన్నారు.. ఎల్.మురుగన్ (కేంద్ర మంత్రి) ఉన్నారు. వారికి ప్రధాన మంత్రి అభ్యర్థులుగా అవకాశం వస్తుందని భావిస్తున్నా” అని అన్నారు. తమిళ నేతలు ప్రధాని పదవిని చేపట్టకుండా డీఎంకే అడ్డుకుందంటూ బీజేపీ నేతలు చెప్పినట్లు వచ్చిన వార్తలపై స్పందించేందుకు స్టాలిన్ నిరాకరించారు. అమిత్ షా బహిరంగంగా ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే.. తాను పూర్తి వివరణ ఇస్తానని చెప్పారు.

## కొవిన్ డేటా లీకేజ్ వార్తలపై కేంద్ర ప్రభుత్వం స్పందన

కొవిన్ డేటా లీక్ వార్తలపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. కొవిడ్ వ్యాక్సినేషన్ కు సంబంధించిన కొవిన్ పోర్టల్ లోని సున్నితమైన సమాచారం లీక్ అయిందంటూ వచ్చిన వార్తలపై కేంద్ర ఆరోగ్య శాఖ స్పందించింది. కొవిన్ పోర్టల్ సురక్షితమని, డేటా లీక్ వార్తలు అవాస్తవమంటూ కొట్టి పారేసింది. ఈ పోర్టల్ లో సమాచారం అత్యంత గోప్యంగా ఉందని తెలిపింది. ఎలాంటి ఆధారం లేకుండా లీకైనట్లు ప్రచారం జరిగిందని వెల్లడించింది. ఈ మేరకు ఘటనపై నివేదిక అందించాలని సీఈఆర్‌టీని కేంద్రం కోరింది.

## మోదీపై వ్యాఖ్య: పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీకి మరోసారి ఊరట!

:పరువు నష్టం కేసులో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి మరోసారి ఊరట లభించింది. కోర్టు హాజరు నుండి మినహాయింపును ఇస్తూ గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ముంబై హైకోర్టు పొడిగించింది. ఆగస్ట్ 2 వరకు ప్రత్యక్ష హాజరు నుండి మినహాయింపును ఇచ్చింది. 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలో మోదీ ఇంటిపేరుపై రాహుల్ చేసిన వ్యాఖ్యలకు గాను బీజేపీకి చెందిన మహేశ్ 2021లో పరువు నష్టం కేసు పిటిషన్ చేశారు. దీనిపై విచారణకు రాహుల్ గాంధీ ప్రత్యక్షంగా హాజరు కావాలంటూ గతంలో స్థానిక కోర్టు సమన్లు జారీ చేసింది. దీనిని సవాల్ చేస్తూ రాహుల్ ముంబై హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై ఇటీవల విచారణ చేపట్టిన జస్టిస్ ఎస్వీ కొత్వాల్ నేతృత్వంలోని సింగిల్ బెంచ్ ధర్మాసనం తీర్పును వాయిదా వేసింది. తాజాగా హాజరు మినహాయింపును న్యాయస్థానం మరోసారి పొడిగించింది.

## దళితబంధులో కేసీఆర్ కుటుంబానికి 30శాతం కమీషన్

- మొదటి పేజి తరువాయి
కేసీఆర్ ది 60 పర్సంట్ సర్కార్ అని అన్నారు. అయినా సిగ్గు లేకుండా తెలంగాణ రన్ నిర్వహిస్తున్న కేసీఆర్ ను రైతులే ఉరికించి కొట్టేరోజులు రాబోతున్నాయన్నారు. మోడీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను గ్రామాల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత బీజేపీ మోర్చా నేతలపై ఉందన్నారు బండి సంజయ్. రాబోయే 20 రోజులు ఇంటింటికీ వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

# తెలంగాణ పోలీస్ లు దేశంలోనే నంబర్ వన్

## తెలంగాణ రన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి




**ఇబ్రహింపట్నం, శుభ తెలంగాణ :** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం కేంద్రంలోని, గురుకుల విద్యాపీఠ్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు తెలంగాణ రన్ ను ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, డిసిపి శ్రీనివాస్ రావు జెండా ఊపి ప్రారంభించారు. తొక్కి కదలిన యువతలో ఉత్సాహం నింపుతూ కదం తొక్కి కదిలిన వారిని ఎమ్మెల్యే అభినందించారు.

అంతకుముందు త్రివర్ణ రంగుల బెలూన్ లను గాలిలో వదిలి,రన్ లో పాల్గొంటున్న వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆయా రంగాలలో సాధించిన ప్రగతిని గుర్తు చేసుకుంటూ ఉత్సాహంగా ముందుకు సాగేలా తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తుందని, ఇందులో భాగంగానే రన్ కు పెద్ద సంఖ్యలో యువతి యువకులు పెద్దలు పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు.తెలంగాణ పోలీస్ దేశంలోనే నంబర్ వన్ అన్నారు. సమాజంలో పోలీసులు పాత్ర చాలా గొప్పదని, శాంతి భద్రతల పరిరక్షణలో వారి సేవలు ప్రశంసనీయమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఎక్కడ లేని విధంగా పోలీసులకు నూతన వాహనాలు, సౌకర్యాలు కల్పిస్తున్నారన్నారు.

షీ టీములు దేశానికి ఆదర్శం అయ్యాయన్నారు. సామాజిక కార్యక్రమాల్లో యువత ముందుకు రావాలని మంత్రి పిలుపునిచ్చారు. అన్ని వర్గాల వారి సంక్షేమం కోసం ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తుందని ఎమ్మెల్యే అన్నారు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల వల్ల అని రంగాల్లో దేశానికి తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటాచారి, ఎసిపి ఉమామహేశ్వర్ రావు, డి సి సి బి వైస్ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య, జిల్లా రైతుబంధు అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, ఎంపీపీ కృపేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రయ్య,సిఐ రామకృష్ణ, లింగయ్య, ఎస్ఐలు ,పోలీసులు, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

## తెలంగాణ రన్ లో మంత్రి మల్లారెడ్డి

**మేడిపల్లి, శుభ తెలంగాణ :** తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ రన్ కార్యక్రమం పీర్జదిగుడా నగర పాలక సంస్థ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఉదయం 6 గంటలకే ఏ వి గ్రౌండ్ లో వందలాది మంది యువత నగర ప్రజలు విద్యార్థులు ఎంతో ఉత్సహం గా పాల్గొన్నారు మంచి డి జె సౌండ్ సిస్టమ్ తో జుంబ డాన్స్ లు వ్యాయమ ప్రక్రియ తో మొదలు పెట్టి ప్రధాన రహదారి పై మారథాన్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా రాష్ట్ర కార్మిక ఉపాధి శాఖ మంత్రి మల్లారెడ్డి సెంట్ర ఆఫ్ ఎట్రాక్షన్ గా నిలిచారు తన ఉత్తేజకరమైన మాటలతో పాటు జోరు స్టెప్పుల తో కేకలు పెట్టించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి లో సంక్షేమం లో నీటి పారుదల 24 గంటల కరెంట్ మిషన్ భగీరథ రైతు సంక్షేమం లో ఇలా తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రగా ఉంది అని మంచి విజన్ ఉన్న ముఖ్యమంత్రి మన కేసీఆర్ అని కొనియాడారు అదే విధంగా మన పీర్జదిగుడా మునిసిపల్ తెలంగాణ లో నెంబర్ వన్ స్తానం లో అభివృద్ధి అవుతుంది అని కొనియాడారు ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ జిల్లా కలెక్టర్ ఆయోగ్ కుమార్ రాచకొండ పోలీస్ కమిషనర్ దేవేంద్ర సింగ్ చౌహన్ జవహర్ నగర్ మేయర్ బొడుప్పల్ మేయర్ పోచారం మునిసిపల్ చైర్మన్ కార్పొరేటర్లు. ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నూతన సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన



**ఇబ్రహింపట్నం, శుభ తెలంగాణ :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని 21 వార్డులో సోమవారం పలు అభివృద్ధి పనులను మున్సిపాలిటి కౌన్సిలర్ కొత్త కురుమ మంగమ్మ, టి పి సి సి కార్యదర్శి కొత్త కురుమ శివకుమార్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అభివృద్ధి పనుల లో భాగంగా 20 లక్షల రూపాయలతో సిసి రోడ్డు పనులకు భూమి పూజ చేశారు.ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు కృషి చేస్తుమని తెలిపారు. అక్కడి కాలనీ ప్రజల తో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.దశలవారీగా మున్సిపాలిటిలోని తన కాలనీని అభివృద్ధి చేస్తాం అన్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు నటరాజు,మాజీ అధ్యక్షులు శంకరయ్య,వెంకటేష్, మల్లేష్,అనిల్, జంగారెడ్డి, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## వెనుకబడిన తరగతుల కుల వృత్తులకు రుణాలు.

### ఎంపీడీవో రోజా రాణి.



**మహబూబాబాద్ శుభ తెలంగాణ :** గూడూరు మండలంలో ఉన్న వెనుకబడిన తరగతుల కులవృత్తులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న 1లక్ష రూపాయల రుణాల కొరకు అప్లై చేసుకోవాలని వెనుకబడిన తరగతుల కులవృత్తుల సహకార లి హైదరాబాద్ వారు కోరడం జరిగిందని ఇట్టి రుణాల కొరకు ఆన్లైన్లో దరఖాస్తు కు కావాల్సిన పత్రాలు సరిచూసుకొని దరఖాస్తు చేసుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని అందిస్తున్న రుణాలను పొందాలని షెడ్యూల్ తెగల వారికి కులవృత్తులకు మాత్రమే వర్తిస్తుందని, వీరు 1,50,000లక్ష ఆదాయం మించకుండా మరియు పట్టణాలలో ఉన్నవారికి 2 లక్షల ఆదాయం లోపే ఉండాలని గూడూరు మండల ఎంపీడీవో రోజా రాణి తెలియపరచడం జరిగింది.

## ఘనంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మన్నె రాజు జన్మదిన వేడుకలు.



**కుత్బుల్లాపూర్ ,శుభ తెలంగాణ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మన్నె రాజు జన్మదిన వేడుకలు ఆయన ఆఫీసులోఅంగరంగ వైభవంగా జరిగాయి.నియోజకవర్గం నుండి అన్ని ప్రాంతాల ప్రజలు, నాయకులు,కార్యకర్తలు తరలివచ్చి తమ అభిమాన నాయకుడికి జన్మదిన శు భాకాంక్షలు తెలపడానికి పెద్ద ఎత్తున తరలివచ్చారు.తమ అభిమాన నాయకుడికి పూల దండాలు శాలువాలతో జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, పెద్ద ఎత్తున వచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.




**కుత్బుల్లాపూర్ శుభ తెలంగాణ :** కుత్బుల్లాపూర్ సూరారంలో నూతనంగా ఏర్పాటైన పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ వెంకటేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలిసిన సీనియర్ జర్నలిస్టులు గణేష్, యాకుబ్, నరేష్.

## తెలంగాణ అవతరణ దశాబ్ది పోలీస్ శాఖ ఆధ్వర్యంలో టూ కె రన్..



**శుభ తెలంగాణ :** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం ఎమ్మెల్యే హనుమంత్ సిందే తెలంగాణ అవతరణ దశాబ్ది దినోత్సవ సందర్భంగా బిచ్కుంద మండల కేంద్రంలో పోలీస్ శాఖ టు కె రన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు పిట్లం ఎస్సై విజయ్ కొండ పిట్ల మండల ఎంపీపీ కవిత విజయ్ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి వైసీపీ లక్ష్మారెడ్డి సీనియర్ ప్రజా ప్రతినిధులు రన్ కార్యక్రమంలో అంబేద్కర్ చౌరస్తా నుండి కమ్మరి గుడి వరకు రన్ కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సీఎం కేసీఆర్ తెలంగాణలో 20 రోజులపాటు జరుపుతూ అంగరంగ వైభవంగా ప్రతి శాఖ వారు ప్రజలు ప్రజాపతి అందరు పాల్గొని ఘనంగా నిర్వహిస్తున్నామని చాలా సంతోషమని వారి ఆలోచన వారి పాలన విధానం ప్రజల శ్రేయస్సు కొరకు అభివృద్ధి కొరకు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి జీవన ప్రమాణ స్థాయిని పెంచడానికి ఎన్నో విధాలుగా కృషి చేస్తూ ఒక మహనీయుడిలాగా పనిచేస్తూ ఎల్లప్పుడూ మన గురించి ఆలోచిస్తూ పని చేస్తున్నటువంటి ఏకైక ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ అని వారు అన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు శాఖ వారు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ స్ఫూర్తిని ప్రతిబింబించేలా తెలంగాణ రన్...

### ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి...




**ఎల్బీనగర్ శుభ తెలంగాణ :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని పీ%ఉ%టీ కాలనీ నందు పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రన్ లో ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా బెలూన్లు ఎగురవేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ స్ఫూర్తిని ప్రతిబింబించేలా తెలంగాణ రన్ను నిర్వహించడం జరుగుతుంది అని పేర్కొన్నారు.పీ%ఉ%టీ కాలనీ చౌరస్తా నుంచి సరూర్ నగర్ స్టేడియం వరకు తెలంగాణ రన్ కొనసాగిందన్నారు. రన్లో ఎమ్మెల్సీ బొగ్గరపు దయనంద్ గుప్త,ఎల్బినగర్ ఏసీపి శ్రీధర్ రెడ్డి,సరూర్ నగర్ ఇన్స్పెక్టర్ జానకి రెడ్డి, ఎల్బినగర్ ఇన్స్పెక్టర్ అంజిరెడ్డి,డిప్యూటీ కమిషనర్లు కృష్ణయ్య, మారుతీ దివాకర్, గడ్డిఅన్నారం మాజీ కార్పొరేటర్లు భవాని ప్రవీణ్ కుమార్,రమేష్ ముదిరాజ్, కుంట్లూరు వెంకటేష్ గౌడ్,బేర బాలకిషన్, డివిజన్ తెరాస అధ్యక్షులు శ్రీశైలం యాదవ్,జక్కిడి మల్లారెడ్డి, రాజిరెడ్డి, చిరంజీవి, తోట మహేష్ యాదవ్, నాయకులు రమణ రెడ్డి, రవిచారి,గండి సన్నీ,కిరణ్, సీనియర్ నాయకులు, చిన్నారులు, క్రీడాకారులు,యువత, కళాశాల విద్యార్థులు, ఉద్యోగులు,వివిధ సంస్థల ప్రతినిధులు,ప్రజప్రతినిధులు,కార్యకర్తలు,పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ నగర్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహావిష్కరణ...




● ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు...

**మిర్యాలగూడ శుభ తెలంగాణ :** ప్రపంచ జ్ఞానమూర్తి ఆధునిక భారత నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహ విస్తరణ శెట్టిపాలెం గ్రామం అంబేద్కర్ నగర్లో నూతనంగా ఏర్పాటు చేసిన విగ్రహావిష్కరణకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టికల్ మూడు ద్వారానే తెలంగాణ రాష్ట్రం సాధించామని అందుకే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని హైదరాబాదులో ముఖ్యమంత్రి నిర్మించారని పేర్కొన్నారు. ప్రత్యేక ఆకర్షణగా కోడిరెక్క చంద్రకళనాగేందర్ కోలాట బృందం ప్రదర్శనను చూసి ఎమ్మెల్యే అభినందించారు. విశిష్ట అతిథులుగా స్థానిక సర్పంచ్ మజ్జిగపు పద్మసుధాకర్ రెడ్డి, జడ్పిటిసి ఇరుగు మంగమ్మవెంకన్న, ఎంపిటిసి పల్ల వీరయ్య హాజరై అంబేద్కర్ సేవలను కొనియాడారు. అంబేద్కర్ నగర్లో అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో విగ్రహ ఏర్పాటు చేయడం జరిగింది. విగ్రహాలు దాతలు, సంఘం అధ్యక్షులు డాక్టర్ ఎలిజాల రమేష్, ఉపాధ్యక్షుడు డాక్టర్ ఈశం జానకిరాములు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ కందుల శివకృష్ణ, కార్యదర్శి బోగరి శ్రీరాములు, కట్ట మల్లేశం గౌడ్, కోడిరెక్క పకీరయ్య, కోడిరెక్క మట్టయ్య, బోలెద్దు వెంకన్న, అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ కోడిరెక్క శంభులింగం, కోడిరెక్క వెంకటయ్య, యువకులు, విద్యార్థిని, విద్యార్థులు, మహిళలు తదితరులు హాజరయ్యారు.



## యాగంలో పాల్గొన్న: పవన్ కళ్యాణ్



**శుభ తెలంగాణ :** మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ యాగం నిర్వహించారు. ధర్మ పరిరక్షణ, ప్రజా క్షేమం, సామాజిక పరివర్తన ఆకాంక్షిస్తూ యాగం చేపట్టారని జనసేన పార్టీ ఒక ప్రకటన విడుదల చేసింది. పవన్ సంప్రదాయబద్ధంగా పట్టు వస్త్రాలు ధరించి పూజలో పాల్గొన్నారని, ఈ యాగం రేపు కూడా కొనసాగుతుందని పేర్కొంది. ఈనెల 14 నుంచి ప్రత్తిపాడు నుంచి పవన్ 'వారాహి' యాత్ర ప్రారంభం కానుంది.

## గౌరారంలో బడిబాట కార్యక్రమం



**శుభ తెలంగాణ :** కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని గ్రామంలోని యుపిఎస్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో ఇంటింటికి తిరుగుతూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు సందర్భంగా వారు మాట్లాడుతూ బడి పిల్లలను తప్పనిసరిగా పాఠశాలకు పంపియాలని పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తల్లిదండ్రులు అందరూ సహకరించాలని వారు కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎండి రజాక్, సంధ్యారాణి, ఎం సంధ్య, భారతి, పిల్లలు తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## మాలల యుద్ధభేరి సభకు లక్షలాదిగా తరలిరండి



**అడ్డగూడూరు మండల శుభ తెలంగాణ :** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జలిజాల ప్రవీణ్ మాల మహానాడు తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షుడు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... మాలల హక్కుల సాధన కోసం ,సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో తగిన ప్రాధాన్యత కోసం మాల జేఏసీ ఆధ్వర్యంలో ఆగస్టు 13న హైదరాబాదు నగరంలో లక్షలాది మందితో మాల యుద్ధభేరి బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు మాల జేఏసీ చైర్మన్ జి. చెన్నయ్య పిలుపు మేరకు తెలంగాణ ఉద్యమంలో వివిధ రూపాల్లో నడిపించిన మాలలకు ప్రభుత్వం తక్షణమే హైదరాబాద్ నగరంలో ఆత్మగౌరవ భవనాన్ని నిర్మించాలని దళిత బంధు రెండవ విడతలో మాలలకు అనుబంధ కులాలకు 50% శాతం యూనిట్లు కేటాయించాలని రాబోయే ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు వాళ్లకు 10% ఎమ్మెల్యే సీట్లను 2 ఎంపీ సీట్లను కేటాయించాలని, సమాజ శ్రేయస్సు కోసం త్యాగం చేసిన ఎవరు చేయని పనులు చేసి మాల, బేగరి, సుంకరి, నేరటి, నేతకాని, పరచాల, బైండ్ల హక్కుల సాధన కోసం ఆగస్టు 13న హైదరాబాదు నగరంలో మాల యుద్ధభేరి బహిరంగ సభను నిర్వహించబోతున్నామని తెలిపారు.

# నాన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ఈ మెగా జాబ్ మేళా


## ఫౌండేషన్ చైర్మన్ దాస్యం అభినవ్ భాస్కర్



**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :** దాస్యం ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాగ్దేవి డిగ్రీ మరియు పిజి కళాశాలలో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమంకు విశేషమైన స్పందన రావడం జరిగిందని ఫౌండేషన్ చైర్మన్ దాస్యం అభినవ్ భాస్కర్ మీడియాతో పంచుకున్నారు. ఉదయం 10:30 గంటలకు కాకతీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య తాటికొండ రమేష్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి యువతి యువకులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిరుద్యోగ యువతి,యువకుల కోసం దాస్యం ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంత భారీ స్థాయిలో జాబ్ ఫెయిర్ ను నిర్వహించి.. అదే స్థాయిలో ఉద్యోగాలు కల్పించాలని దృఢ సంకల్పంతో ఉండడం అభినందనీయం.స్వర్గీయ దాస్యం ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్ పేరు మీద నేడు మీకు ఉద్యోగాలు కల్పిస్తుంటే...నాకు మాత్రం ఆనాడు ఆయనే ప్రత్యేక్షంగా నేను అసిస్టెంట్ ప్రొఫెసర్ గా ఉద్యోగం పొందడానికి కృషి చేసిన విషయాన్ని ఈ సభ ముఖంగా మీ ముందు ఉంచుతున్నాని ఆయన అన్నారు.. ప్రతి ఒక్కరు ఈ జాబ్ మేళా ద్వారా ఉద్యోగం సాధించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన కోరుకున్నారు.అనంతరం ఫౌండేషన్ చైర్మన్, 60వ డివిజన్ కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్ మాట్లాడుతూ...దాస్యం ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాకు విశేష స్పందన రావడం. ఒక రకంగా బాధకారమైనప్పటికి..ఇంకో రకంగా సంతోషాన్ని ఇస్తుంది. ఎందుకంటే ఇంత స్థాయిలో నిరుద్యోగితను చూడడం ఒక రకంగా బాధకారమైనప్పటికి... మా ఫౌండేషన్ కల్పిస్తున్న అవకాశాన్ని అందిపుచ్చుకుని ఉద్యోగం సాధించాలనే కసితో జాబ్ మేళాకు రావడం అభినందనీయం.ముందుగా ఈ జాబ్ మేళా ఏర్పాటు నేపథ్యం ఒకసారి మీ దృష్టికి తీసుకెళ్లి ముందుకు వెళ్తాను.... " నేను వివిధ కార్యక్రమాలకు హాజరవుతున్న క్రమంలో చాలా మంది యువత అన్న ఏమైనా జాబ్ ఉంటే పెట్టించండి చాలా మంది యువకులు సంప్రదించిన సందర్భాలు కోకొల్లలుగా ఉన్నాయి... అట్లాంటి సన్నివేశాల నుండి పుట్టిందే ఈ మెగా జాబ్ మేళా, అంతేకాకుండా ఒకరికి ఉపాధిని కల్పిస్తే...దాని ప్రయోజన ఫలితం మనం వర్ణించలేనిది.. అందుకే నా శక్తిని అంత దారపోసి స్థానిక యువత స్థానికంగా ఉద్యోగం కోరుకుంటారు అనేక స్థానిక కంపెనీలను ఒప్పించి మీ ముందుకు తీసుకురావడం జరిగింది... కాబట్టి మీరందరు ఉద్యోగాలు సాధించాలని కోరుతున్నాను.చాలా అవసరం ఉన్న వారికి ఉద్యోగం కల్పిస్తే... ఎలా ఉంటుందో ఒక సంఘటనను ఈ వేదిక ద్వారా మీ దృష్టికి తీసుకువస్తాను. నిన్నటికి నిన్న నేను మా డివిజన్లో రామనాథం గారి మన వేదిక అనే బాంకెట్ హాల్ ప్రారంభానికి నన్ను ఆహ్వానించడానికి వచ్చి...ప్రారంబానికి తప్పకుండా రావాలని పదే పదే అంటున్నాడు.. కచ్చితంగా వస్తాను అని చెప్పిన అనంతరం అనంతరం ఆయన ఒక విషయాన్ని నాతో పంచుకున్నారు..." అదేంటంటే గత 28 ఏండ్ల క్రితం ప్రజా నాయకులు స్వర్గీయ దాస్యం ప్రణయ్ భాస్కర్ గారు... ఆయనకు ఆర్.టి.సి సంస్థలో ఉద్యోగం పెట్టిస్తే...బాగుపడి తన ఇద్దరు కొడుకులు అమెరికాకు పంపి అక్కడ వారు ఉద్యోగం చేస్తూ పంపిన డబ్బులతో ఇక్కడ బాంకెట్ హాల్ నిర్మాణం చేసుకుని వచ్చిన ఆదాయంతో రిటైర్మెంట్ తరువాత ఆత్మగౌరవంగా బ్రతుకుతాం బిడ్డ అని ఎంతో ఉద్వేగంతో నాతో పంచుకుంటుంటే ఆయన కొడుకుకుగా నేను మాత్రం ఒక్కటి అనుకున్న " అందరూ పుడతారు మరణిస్తారు...కానీ కొందరు మాత్రమే మరణించి జీవిస్తారు " దానికి సజీవ సాక్ష్యమే ఈ సన్నివేశం... అని ఉద్యోగం కల్పిస్తే ఆయా కుటుంబాల్లో వెలుగులు నింపుతామని అర్థమయ్యి మీకోసం నా ప్రయత్నంగా జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందని అభినవ్ భాస్కర్ అన్నారు. అంతేకాకుండా జాబ్ మేళా నిర్వహణ ప్రత్యేకతను కూడా అభినవ్ భాస్కర్ మీడియాకు వివరించారు.చాలా మంది ఉద్యోగాల కోసం రిఫర్ చేయమని అడిగేవారు..కానీ నేడు ఆయా కంపెనీలను మీ ముందుకు తీసుకురావడం జరిగింది.ఇంకో అంశం ఏంటంటే జాబ్ మేళాకు యువతులు అధిక సంఖ్యలో హాజరు కావడం మరొకప్రత్యేకత.అలాగేఇంజనీరింగ్,ఎం.బి.ఏ,ఎం.సి.ఏ లాంటి చదువులు చదివిన వారికి నేడు క్యాంపస్ ప్లేస్ మెంట్స్ మరియు కంపెనీ ఇంటర్వ్యూల్లో ఉద్యోగాలు వస్తాయి.. కానీ ఎస్.ఎస్.సి,ఇంటర్, డిగ్రీ మధ్యలో ఆపినవారికి ఎలాంటి అవకాశాలు ఉండవు కాబట్టి మా మెగా జాబ్ ఫెయిర్ ద్వారా వాళ్లకు మొదటి ప్రాధాన్యత కల్పించాం.మా మెగా జాబ్ ఫెయిర్ ద్వారా ఇద్దరు వికలాంగులకు ఉద్యోగం కల్పించడం అత్యంత సంతృప్తినిచ్చిందని ఆయన అన్నారు.అనంతరం జాబ్ మేళాలో 100కు పైగా కంపెనీలు పాల్గొనగా 3050 ప్రత్యేక్షంగా నమోదు జరుగగా 1650 ఆన్లైన్ ద్వారా నమోదు జరిగిందని..అందులో మొదటి విడతగా 800 ల మందికి ఉద్యోగాలను కల్పిస్తే అందులో 2.50 లక్షల వార్షిక వేతనం వాళ్ళ నుండి నెలకు 18 వేల జీతం వరకు ఎంపికైన అభ్యర్థులు ఉన్నారు... రెండవ దశలో ఇంకా ఇంటర్వ్యూలు జరుగుతుండగా అందులో దాదాపుగా 350 మందికి ఉద్యోగాలు కల్పించనున్నామని అభినవ్ భాస్కర్ ప్రకటన విడుదల చేశారు.రాబోయే రోజుల్లో నిర్వహించే పలు సేవా కార్యక్రమాలకు ఈ మెగా జాబ్ మేళా వెయ్యేనుగుల బలాన్ని చేకూర్చింది.ఇందులో భాగమైన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఏ శేషాచలం, 60వ డివిజన్ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు రాంరాజ్, ప్రధాన కార్యదర్శి రోకుల సతీష్, పలు కంపెనీల ప్రతినిధులు, యువతి,యువకులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీల రిజర్వేషన్ వర్గీకరణ చట్టబద్ధత కల్పించడంలో జాప్యం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

- మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ ముఖ్య అతిథిగా: చాగంటి రమేష్
- సమావేశంలో మాట్లాడుతున్న చాగంటి రమేష్



**తొర్రూర్ శుభ తెలంగాణ :**ఈరోజు నెల్లికుదురు మండలంలోని స్థానిక గెస్ట్ హౌస్ నందు ఎమ్మార్పీఎస్ మరియు ఎం ఎస్ పి ముఖ్య కార్యకర్తల సమావేశం బిర్రు యాకయ్య, మాదిగ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికిఎమ్మార్పీఎస్ మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ ముఖ్యఅతిథిగా శాగంటి రమేష్, మాదిగ పాల్గొనిమాట్లాడుతూ...ఎస్సీల రిజర్వేషన్ వర్గీకరణ చట్టబద్ధత కల్పించడంలో కేంద్రాల్లో ఉన్నటువంటి బిజెపి అలసత్వాన్ని ప్రదర్శిస్తుందని అధికారంలోకి వస్తే 100 రోజులలో వర్గీకరణ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన బిజెపి నేటికీ 9 సంవత్సరాలు గడుస్తున్న వర్గీకరణ ఎందుకు చేయడం లేదని, రాష్ట్రంలో వర్గీకరణకు మద్దతు ఇస్తూనే అఖిలపక్షాన్ని ఢిల్లీకి ఎందుకు తీసుకెళ్లట్లేదు అని ఆయన ప్రశ్నించారు. వర్గీకరణ బిల్లు పెట్టి ఆమోదింప చేయకుండా ఉంటే రాబోయే రోజుల్లో బిజెపిని దళితవాడలకు రానివ్వమని తెలియజేశారు. ఈకార్యక్రమంలో..ఎమ్మార్పీఎస్ మహబూబాబాద్ జిల్లా కోకన్వీనర్ పోలేపాక ప్రవీణ్ మాదిగ, తుల వెంకన్న,మాదిగ గడ్డమీద వెంకన్న మాదిగ, వడ్లకొండ రామకృష్ణ,మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## కేసుల పాలయిన ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించాలి

## జాయింట్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేత



**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :** కేసుల పాలయిన తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని ధగా పడ్డ తెలంగాణ మలి దశ ఉద్యమ కారుల ఐక్య వేదిక మానుకోట జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు దార్ల శివరాజ్, ఎండీ అహ్మద్ ఖాన్, ఇనుగుర్తి సుధాకర్, కైరంకొండ రాము, తదితరులు కోరారు. ఉద్యమ కార్యాచరణ లో భాగంగా ఈ రోజు జాయింట్ కలెక్టర్ డేవిడ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ...ఉద్యమం తో సంబంధం లేని వారు, తెలంగాణ ఏర్పాటు కు వ్యతిరేకంగా పని చేసిన వారు తెలంగాణ ప్రభుత్వం లో పెద్ద మనుషులుగ చేలామని అవుతున్నారని మేమేమో ఎలాంటి అవకాశాలు, అభివృద్ధి లేక రోజు రోజుకు సమస్యల పాలవుతున్నామని వారు తెలిపారు. అర్హులైన వారికి ప్రభుత్వ ఉద్యోగాలు, దళిత బంధు, డబుల్ బెడ్ రూమ్, ఇండ్ల స్థలాలు, మూడెకరాల భూమి,10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం ఇలా 10 డిమాండ్ లతో కూడిన వినతి పత్రం ను అందజేశారు. ఈ కార్యక్రమం లో పుచ్చకాయాల రామకృష్ణ, కూనపురి నీలేష్ రాయ్, ఖయ్యూమ్, గుంజే హన్మంతు, బానోత్ భాస్కర్, సీత రామ్, వేమూనూర్ సాయి, బాలరాజు,ఇంతియాజ్ అహ్మద్, చెక్కల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## దేశానికే దిశా నిర్దేశం చేసేలా ఆసరా పెన్షన్ పథకం,

- వికలాంగులకు ఆత్మగౌరవ%శీ%తో పాటు, వారి కుటుంబలకు ఆర్థిక భరోసాను కల్పించినా ఏకైక ముఖ్యమంత్రి గౌరవ సీఎం కెసిఆర్ గారు
- మండల %దీ=వా% పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య పెద్దవంగర అన్నారు.



**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :**తెలంగాణ రాష్ట్ర అవతరణ దశబ్ది ఉత్సవాలలో భాగంగా వికలాంగుల పెన్షన్ 3016 నుండి 4016 రూపాయలకు గౌరవ సీఎం కెసిఆర్ గారు పెంచిన సందర్భంగా ఈరోజు మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ దగ్గర మండల వికలాంగుల ఫోరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని వికలాంగులతో కలిసి గౌరవ సీఎం కెసిఆర్ మరియు గౌరవ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గార్ల చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం కేక్ కట్ చేయడం జరిగింది.తరువాత మాట్లాడుతూ వికలాంగుల సంక్షేమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే అగ్రస్థానంలో ఉందని అన్నారు.గౌరవ మంత్రి దయాకర్ రావు గారు వికలాంగుల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా,తన ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిరుపేద వికలాంగులకు ట్రై స్కూటీలను పంపిణి చేసినా మహనీయుడు గౌరవ దయాకర్ రావు గారేనని తెలిపారు.
ఈ సందర్భంగా 1000 రూపాయలు పెంచిననందుకు వికలాంగుల అందరు గౌరవ సీఎం కెసిఆర్ మరియు గౌరవ మంత్రి గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియచేసారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు దుంపల సమ్మయ్య,మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు %ఎం%. ముజీబ్,గ్రామ పార్టీ అధ్యక్షులు కుకట్ల వీరన్న, కేశబోయిన కుమారస్వామి, జాటోత్ శ్రీనివాస్,%దీ=వా% నాయకులు ధరవత్ దేవేందర్,ఉప్పరగూడెం పార్టీ కార్యదర్శి దుంపల చిన్న సమ్మయ్య,శివరాత్రి సంపత్, వికలాంగులు గుగులోత్ పంతులు,కాసాని అశోక్,శివరాత్రి సుగుణమ్మ, చింతల ఎల్లమ్మ, కందుల పద్మ,రాంపాక యాకయ్య,చిలుక సోమశేఖర్, జాటోత్ సీతారాం, జలగం సోమన్న, గుగులోత్ శక్రు, నాయకులు మరాఠి వెంకటనర్సు, తేజవత్ యాకన్నా,చిలుక సంపత్, నారాయణ తదితరులు పాల్గొన్నారు...

## రైతాంగం శ్రేయస్సే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం గోదామునిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం

- ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి
- నాబార్డ్ సహకారంతో 52 లక్షలతో శంకుస్థాపన
- రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అనేక రకాల ప్రోత్సాహకాలు



**ఇబ్రహింపట్నం శుభ తెలంగాణ :**యాచారం మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ రాజేందర్ రెడ్డి పాలకవర్గం ఆధ్వర్యంలో గోదాము నిర్మాణానికి సోమవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి హాజరై భూమిపూజ నిర్వహించి శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నాబార్డు సహకారం తో 52 లక్షల తో గోదాం నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు.గోదాము నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.రైతాంగం శ్రేయస్సే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుబంధు, రైతు బీమా అమలు చేస్తున్నారన్నారు. గోదాం నిర్మాణంతో రైతులకు మేలు జరుగుతుంది.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అనేక రకాల ప్రోత్సాహకాలు అందిస్తోందన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా డీసీసీబీ చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి,వైస్ చైర్మన్ కొత్తకురుమ సత్తయ్య, డీసీఓ దాత్రి దేవి, జిల్లా సీఈవో ఆర్ సి శ్రీనివాసులు,రైతుబంధు సమన్వయ సమితి అధ్యక్షుడు వంగేటి లక్ష్మా రెడ్డి,ఇబ్రహింపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చెంద్రయ్య, ఎంపిపి సుకన్య బాషా, జడ్పిటీసీ జంగమ్మ యాదయ్య, పీఏసిఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, సీఈవో నాగరాజు,ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ శంకర్ నాయక్, మల్లేష్, వెంకట్ రెడ్డి, పిఏసిఎస్సి డైరెక్టర్లు, భాష, మల్లారెడ్డి, స్వరూప, శశికళ, కళమ్మ,పురుషోత్తం రెడ్డి, మధుకర్ రెడ్డి, లక్ష్మయ్య, నరేందర్, ఎమ్మార్వో సుచరిత, ఎంపీడీవో విజయలక్ష్మి, సర్పంచ్ లు శ్రీధర్ రెడ్డి, హబిబుద్దిన్,జగదీష్,కృష్ణ, ఉదయ్ శ్రీ,సంతోష,ఇందిర,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కర్నాట రమేష్ గౌడ్,ఇతర సొసైటీ సీఈఓ లు డైరెక్టర్లు రైతులు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికులు బీసీలు కారా...?

- గౌడ కులస్తులపై వివక్షత చూపుతున్న కేసీఆర్ ప్రభుత్వం
- తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ముందున్న గీత కార్మికులు
- రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వానికి గీత కార్మికులు బుద్ధి చెప్పడం ఖాయం
- సర్వాయి పాపన్న గౌడ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బూరుగు శ్రీకాంత్ గౌడ్
- బూరుగు శ్రీకాంత్ గౌడ్



**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :**తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది వేడుకల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం గౌడ కులస్తులను అవమానించిందని, రాష్ట్ర ప్రభుత్వం అందించే రూ.లక్ష ఆర్థిక సాయం జాబితాలో గౌడ కులస్తులను చేర్చకపోవడం అంతర్యం ఏమిటని సర్వాయి పాపన్న గౌడ సంక్షేమ సంఘం మానుకోట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బూరుగు శ్రీకాంత్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ....గౌడ కులస్తులు బీసీ కులాల్లో లేరా...గౌడులు కులవృత్తికి పనికిరారా...తెలంగాణ ప్రభుత్వం కులగజ్జితో కులాలను అవహేళన చేస్తూ...రాజకీయ పబ్బం గడుపుతుందని మండిపడ్డారు. వృత్తిదారులకు ఆర్థికసాయం అందించడం అభినందనీయమని, కానీ అందులో గౌడ కులస్తులను చేర్చకపోవడం బాధాకరమని అన్నారు. ప్రాణాలను సైతం గుప్పిట్లో పెట్టుకొని ఆకాశమంత తాటి చెట్టు ఎక్కి కుటుంబాన్ని సైతం పక్కనపెట్టి జీవితంతో పోరాడే ఏకైక వ్యక్తి గౌడన్న అని గుర్తు చేశారు. అలాంటి గౌడన్న బ్రతికున్నప్పుడు లేని ఎక్స్గ్రేషియా...చనిపోగానే ఎక్స్గ్రేషియా ఇవ్వడం ఎందుకు అని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక ఓటు శాతం ఉన్న గౌడ కులాన్ని ఎందుకు పరిగణలోకి తీసుకోలేదో...సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. లక్ష రూపాయల సహాయం అందించే కులాల జాబితాలో తక్షణమే గీత కార్మికుల కులాన్ని చేర్చి ఉత్తర్వులు జారీ చేయాలని,అప్పటి వరకు ఈ పథకాన్ని నిలిపివేయాలని కోరారు. ఉత్తర్వులు జారీచేయని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గీత కార్మికులను ఏకం చేసి సర్వాయి పాపన్న గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు బొల్లేపెల్లి సతీష్ గౌడ్ మరియు నాయకులు పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి.....

- మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య....
- వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి....



**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :**దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తొర్రూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం కమిషనర్ సింగారపు కుమార్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా చైర్మన్ వైస్ చైర్మన్ మాట్లాడుతూ ఈనెల 13న మహిళా సంక్షేమం రామ ఉపేందర్ గార్డెన్స్ లో నిర్వహించడం జరుగుతుందని అలాగే ఈనెల 16న పట్టణ ప్రగతిలో భాగంగా ఎల్ వై ఆర్ గార్డెన్లో నిర్వహించే సభకు పంచాయతీరాజ్ మరియు నీటిపారుదల శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరవుతారని కావున ఇట్టి కార్యక్రమానికి కార్యకర్తలు నాయకులు మహిళా సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంత చేయగలరని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, వార్డ్ కౌన్సిలర్లు గుగులోతు శంకర్, నాయకులు దొంగరి శంకర్, బిజ్జాల అనిల్,రవి, జంపా, సీనియర్ అసిస్టెంట్ కట్ట స్వామి తదితరులు పాల్గొన్నారు

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com